# Andhra Jyothi

## పోలీసు రాత పరీక్ష ఉర్దూలో రద్దు

హైదరాబాద్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఏపీ పోలీసు ఉద్యోగ నియామకాల ప్రవే శ పరీక్షల్లో రిక్రూట్‌మెంట్‌బోర్డు కీలకమార్పులు చేసింది. పరీక్షల్లో ఇప్పటివరకూ ఉన్న ఉర్దూ ఆప్షన్‌ను తీసివేసింది. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు, ఆం గ్లం తోపాటు హైదరాబాద్ జోన్ డిమాండ్ మేరకు ఉర్దూను కూడా ఆప్షన్‌గా చేర్చారు. విభజన అనంత రం ఏపీలో ఉర్దూయే చదివిన అభ్యర్థులు లేకపోవడంతో పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ఈ నిర్ణయం తీసుకుందని బోర్డు చైర్మన్ అతుల్‌సింగ్ తెలిపారు.